ఘనంగా వరుణ యాగం

- వర్షం కోసం జంబుకేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు
- గొప్ప సంకల్పంతో హోమాలు ప్రారంభించిన విప్ దంపతులు


కుటుంబ సభ్యులతో కలసి హోమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ కాపు దంపతులు

రాయదుర్గం: సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులందరికీ సౌభాగ్యం కలగాలని విప్ దంపతులు కాపు రామచంద్రారెడ్డి, కాపు భారతి, కోడలు అలేఖ్యరెడ్డి ముక్కోటి దేవతలను ప్రార్థిస్తూ వరుణయాగం చేపట్టారు. ఇందుకు పట్టణంలోని ప్రసిద్ధి చెందిన స్వయంభు జంబుకేశ్వరస్వామి ఆలయం వేదికగా ప్రత్యేక యాగాలు, యజ్ఞాలు, హోమాలు నిర్వహించారు. గురువారం వేకువజామున కుంభాభిశేకం, సహస్ర ఘటాభిషేకం లాంటి పూజలతో యాగాన్ని విప్ దంపతులు పారంభించారు. అనంతరం వేద పండితులు, రైతులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, బ్రాహ్మణసంఘం తో కలసి ఆలయ ప్రదర్శన చేపట్టారు. జలదిగ్బందంలో ఉన్న జంబుకేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వరుణ జపం, ఇంద్రపజ్జన్య, ఋశ్యశృంగ మహర్షికి పూజలు చేపట్టి హోమాల్లో పాల్గొన్నారు. అనావృష్టి తొలగి.. కుంభవృష్టితో సంవృద్ధిగా వర్షాలు కురవాలని బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం చేపట్టారు. అనంతరం విప్ మాట్లాడుతూ దేశానికి వెన్నుముక అయిన రైతు బాగుంటేనే దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. గడచిన నాలుగేళ్ల విస్తారంగా వానలు కురిశాయన్నారు. ఈ ఏడాది ముఖం చాటేయడంతో హోమాలు నిర్వహించామన్నారు. రైతులను ఆదుకునేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికే చర్యలు చేపట్టారన్నారు. కార్యక్రమంలో ఈఓ నరసింహారెడ్డి, పార్టీ పట్టణ కన్వీనర్ అరవ శివప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజ రాజ్‌నాయక్, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, బ్రాహ్మణసంఘం అధ్యక్షుడు కోడూరు రవీంద్రనాథ్, సెక్రటరీ వెంకటేశ ఆచారి, సభ్యులు వెంకటేశ ప్రసన్న, రాఘవేంద్ర, నాయకులు బొమ్మనహాళ్ చంద్రశేఖర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు గణిగేర నాగిరెడ్డి, కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి గోవిందు, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, ఎంపీపీ, జెడ్పీటీసీ, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

రాయదుర్గంటౌన్: నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేశామని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. సంక్షేమ పథకాలతో పాటు దశలవారీగా రాయదుర్గం పురపాకలసంఘంలో అభివృద్ధికి పెద్దపీట వేశామన్నారు. గురువారం పట్టణంలోని 22వ వార్డు మొలకాల్మూరు రోడ్డు సున్నపుబట్టీల వద్ద రూ.3.40 లక్షల సాధారణ నిధులతో ఏర్పాటు చేసిన కొత్త బోరు, సిస్టన్ ట్యాంకును కౌన్సిలర్ పెద్ద వన్నూరుస్వామితో కలసి విప్ ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. విప్ మాట్లాడుతూ ప్రాధాన్యత క్రమంలో పట్టణంలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు చేపడతున్నామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్‌ను 'కరువు జాబితా'లో చేర్చండి


కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి, చిత్రంలో విప్ కాపు

రాయదుర్గం: రాయదుర్గం నియోజకవర్గంలో నెలకొన్న అనావృష్టి కారణంగా డి హీరేహాళ్, గుమ్మఘట్ట, రాయదుర్గం, కణేకల్లు మండలాలను కరువు జాబితాలో చేర్చి బొమ్మనహాళ్‌ను చేర్చలేదని, ఆ ప్రాంత రైతుల వినతి మేరకు బొమ్మనహాళ్‌ను కూడా కరువు మండలాల జాబితాలో చేర్చేలా కృషి చేయాలంటూ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి విజ్ఞప్తిచేశారు. తిరుపతిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో పెద్దిరెడ్డిని కలసి చర్చించిన విషయాలను విప్ విలేకరులకు వెల్లడించారు. బొమ్మనహాళ్ మండలాన్ని కరువు జాబితాలో చేర్చేందుకు మంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లగానే సత్వరం స్పందించి విపత్తు నిర్వహణశాఖతో పాటు జిల్లా కలెక్టర్ గౌతమితో ఫోన్‌లో మాట్లాడారన్నారు. త్వరలోనే బొమ్మనహాళ్‌ను కూడా కరువు మండలాల జాబితాలో ప్రకటించేలా మంత్రి కృషి చేస్తారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రైతుల పక్షపాతి అని, రైతులకు సహాయం చేసే విషయంలో వెనుకడుగు వేయరన్నారు. రైతులను రెచ్చగొట్టేలా రాజకీయాలు చేయొద్దని టీడీపీ నాయకులకు విప్ హితవు పలికారు.

రేపు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

గుమ్మఘట్ట: మండలంలోని గొల్లపల్లిలో శనివారం ఉదయం 7 గంటలకు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ నరసింహమూర్తి గురువారం తెలిపారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి హాజరవుతారన్నారు. కావున మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది , వలంటీర్లు హాజరు కావాలన్నారు.

మండల మీట్ రేపు

కణేకల్లు: మండల సర్వసభ్య సమావేశం శనివారం ఉదయం 11 గంటలకు స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసులు గురువారం తెలిపారు. సమావేశానికి ఎంపీటీసీ, సర్పంచులతోపాటు వివిధశాఖల అధికారులు హాజరు కావాలన్నారు.

షాపు గదుల వేలం మళ్లీ వాయిదా

రాయదుర్గంటౌన్: పురపాలకసంఘం కూరగాయల మార్కెట్ పైఅంతస్తులోని షాపు రూముల వేలం గురువారం ఆరోసారి వాయిదా పడింది. ఈ నేపథ్యంలో వేలం రద్దు చేసి తదుపరి ప్రణాళికపై మున్సిపల్ సీడీఎంఏకు లేఖ ద్వారా వివరణ ఇవ్వనున్నట్లు కమిషనర్ దివాకర్‌రెడ్డి తెలిపారు. క్షేత్రస్థాయిలో షాపు రూముల అద్దెకు ఎందుకు ఆసక్తి చూపడం లేదనే విషయాలను ప్రభుత్వానికి నివేదిస్తూ అద్దె తగ్గింపులపై అవకాశం కల్పించాలని కోరతామన్నారు. కాగా మున్సిపల్ కూరగాయల షాపింగ్ కాంప్లెక్స్‌లో దాదాపు 42 రూములు పైఅంతస్తు కావడం, గుడ్‌విల్ డిపాజిట్, అద్దెలు అధికంగా ఉండడం, రాకపోకలకు సరైన వసతి లేకపోవడంతోనే ఎవరూ ఆసక్తి కనబరచడం లేదని తెలుస్తోంది.

క్లుప్తంగా

బస్సు సర్వీసులను పునరుద్ధరించండి


ఆర్టీసీ ఎండీ ద్వారక తిరుమలరావును కలసిన వైఎస్సార్‌సీపీ నాయకుడు భీమిరెడ్డి

ఉరవకొండ: ఉరవకొండ నుంచి బళ్లారి (వయా పాల్తూరు, రూపనగుడి) మీదుగా బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి తనయుడు యువనేత వై.భీమిరెడ్డి గురువారం విజయవాడలో ఆర్టీసీ ఎండీ ద్వారక తిరుమలరావును కలసి వినతి పత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ తన తండ్రి ఎమ్మెల్సీ చొరవతో ఈమధ్య కర్ణాటక–ఆంధ్రప్రదేశ్ అంతర్రాష్ట్ర రవాణా అగ్రిమెంట్ రెన్యూవల్ అయిందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఉరవకొండ–బళ్లారి సర్వీసులను వెంటనే ప్రారంభించాలన్నారు. ఇందుకు సంబందించిన ఉత్తర్వులు విడుదల చేయాలన్నారు. స్పందించిన ఎండీ అగ్రిమెంట్ ప్రభుత్వ ఆమోదం కోసం పంపామని, ఆమోదం పొందగానే బస్సు సర్వీసులను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు.

నివాళి


మృతదేహానికి నివాళులర్పిస్తున్న కాపు భారతి

గుమ్మఘట్ట: మండలంలోని దేవరెడ్డిపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు మోహన్‌రెడ్డి (44) అనారోగ్యంతో గురువారం మృతిచెందాడు. అలాగే వైద్యం గుండ్లపల్లికి చెందిన పొబ్బర్లపల్లి తిప్పేస్వామి(52) గుండెపోటుతో బుధవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న రెడ్‌క్రాస్ సొసైటీ చైర్‌పర్సన్ కాపు భారతి ఆయా గ్రామాలకు వెళ్లి మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ బీమా తక్షణసాయం కింద రూ.10 వేలను కుటుంబ సభ్యులకు అందజేశారు. జెడ్పీటీసీ సభ్యుడు పీఎస్ మహేష్, పార్టీ మండల కన్వీనర్ గౌని కాంతారెడ్డి, సర్పంచులు కోట్ల ఉమేష్‌రెడ్డి, రమేష్, ఎర్రిస్వామిరెడ్డి, వైస్ ఎంపీపీ రామకృష్ణారెడ్డి, ఎంపీటీసీ ఈరన్న, కాంట్రాక్టర్లు ఆర్టీ కాంతారెడ్డి, కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, నాయకులు రామిరెడ్డి, గలగల సిద్దప్ప, కేఎం రాజు,ధనుంజయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తక్షణ సాయం అందజేత

గుమ్మఘట్ట: మండలంలోని గౌనికుంట గ్రామంలో రైతు బ్యుందేష్(40) గుండెపోటుతో మూడు రోజుల క్రితం మృతిచెందాడు. వైఎస్సార్ బీమా తక్షణ సహాయం కింద రూ.10 వేల నగదును మృతుడి కుటుంబ సభ్యులకు వైఎస్సార్‌సీపీ నాయకులు హనుమప్ప, తిప్పేస్వామి అందచేశారు. మిగిలిన మొత్తం నామినీ బ్యాంకు ఖాతాలో జమవుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక


సిద్దిక్, లాల్‌ప్రతాప్‌రెడ్డిని అభినందిస్తున్న దృశ్యం

బొమ్మనహాళ్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు మండలంలోని దర్గాహొన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సిద్దిక్, లాల్‌ప్రతాప్‌రెడ్డి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు రవిప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎ.హామీమా, కృష్ణ తెలిపారు. అక్టోబర్ 30న అనంతపురం జిల్లాలో ఆర్ట్స్ కళాశాలలో జరిగిన ఫుట్‌బాల్ పోటీల్లో అండర్–17 విభాగంలో సిద్దిక్, అండర్–14 విభాగంలో లాల్‌ప్రతాప్‌రెడ్డి సత్తా చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఈనెల 3 నుంచి 5వ తేదీ వరకు ఎమ్మిగనూరులో జరగనున్న రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో వారు పాల్గొంటారన్నారు.

విద్యార్థికి అభినందన


రాష్ట్ర స్థాయి ఫుట్‌బాట్ పోటీలకు ఎంపికైన రాజుతో హెచ్‌ఎం, పీడీలు

ఉరవకొండ: స్థానిక ఎస్‌కే ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి కె.రాజు అండర్–14 రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. గురువారం పాఠశాలలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం మల్లికార్జున, పీడీలు అష్రాఫ్‌హుసేన్, రాజేష్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అక్టోబర్ చివరి వారంలో అనంతపురం ఆర్టీటీ ఫుట్‌బాట్ క్రీడా మైదానంలో జరిగిన జిల్లా స్థాయి అండర్–14 పోటీల్లో రాజు ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. రాజు, పీడీలను హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

పేదల మేలుకోరే గొప్ప సీఎం జగన్


మెడికల్ కిట్ అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప

రాయదుర్గంటౌన్: పేదల మేలు కోరే గొప్ప సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప అన్నారు. పట్టణంలోని శాంతినగర్ హెచ్‌పీ పెట్రోల్ బంక్ వద్ద డీఆర్‌ఎల్ భవనంలో 1వ సచివాలయ పరిధిలోని 1, 2వ వార్డు ప్రజలకు ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష మెగా హెల్త్ క్యాంపును కౌన్సిలర్ భీమనపల్లి నాగవేణితో కలసి ఆమె ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. 'జగనన్న ఆరోగ్య సురక్ష'ను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి, మేనేజర్ ప్రసాద్, కౌన్సిలర్లు పొరాళ్ల గోవిందరాజులు, శారదమ్మ, వార్డు ఇన్‌చార్జ్‌లు పొరాళ్ల శివకుమార్, దివాకర్, బషీర్ అహ్మద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ప్రభుత్వ భవనాల ప్రారంభం

కణేకల్లు: మండలంలోని సొల్లాపురం గ్రామంలో సచివాలయం, ఆర్బీకే నూతన భవనాలను శుక్రవారం ఉదయం 11 గంటలకు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ప్రారంభించనున్నట్లు వైఎస్సార్‌సీపీ నాయకుడు భాస్కర్‌రెడ్డి తెలిపారు. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

సర్మస్ హుసేన్సీ దర్గాలో ఫాతెహాలు


అలంకరణలో స్వామి సమాధి


సందడిగా లాలుస్వామి పీర్లమకాన్

బొమ్మనహాళ్: మండలంలోని దర్గాహొన్నూరు సర్మస్ హుసేన్సీ స్వామి దర్గాలో గురువారం ప్రత్యేక ఫాతేహాలు సమర్పించారు. ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. దర్గా పెద్దలు ఉదయం స్వామి సమాధికి గంధం పూసి నూతన వస్త్రాలతో అలంకరించి ప్రత్యేక ఫాతేహాలు, ప్రార్థనలు నిర్వహించారు. భక్తులు దర్గా ఆవరణంలో కందూరీలు చేశారు.

కణేకల్లు: మండలంలోని ఎన్.హనుమాపురం గ్రామంలో లాలుస్వామి పీర్లకు ప్రత్యేక ఫాతేహాలు నిర్వహించారు. మహిమాన్వితుడైన పీర్లదేవుళ్లకు ప్రతి గురువారం భక్తులు ఆలయానికొచ్చి పూజలు చేయిస్తారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పీర్లచావిడితోపాటు అగ్నిగుండాన్ని పూలతో అలంకరించారు. అనంతరం భక్తులు చక్కెర ఫాతేహాలు చేయించారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు ఇబ్బందులు పడకుండా రాత్రి పూట భోజన వసతి కల్పించినట్లు ఆలయ ధర్మకర్త పైనేటి తిమ్మప్పచౌదరి తెలిపారు.

వైభవంగా వాల్మీకి జయంతి


వాల్మీకి చిత్రపటాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

శెట్టూరు: మండలంలోని బసంపల్లిలో వాల్మీకి జయంతి వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని బోయ కులస్తులు జ్యోతులతో వాల్మీకి చిత్రపటాన్ని ఊరేగించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు నాగేంద్ర, చన్నమల్లి, హనుమతురాయుడు, శివప్ప, వన్నూరుస్వామి, మధు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

5,217 మందికి పింఛన్ల పంపిణీ

గుమ్మఘట్ట: మండల వ్యాప్తంగా 6262 మంది పింఛన్‌దారులుండగా 5,217 మందికి వలంటీర్లు పంపిణీ చేశారని ఎంపీడీఓ నరసింహమూర్తి గురువారం తెలిపారు. మిగిలిన లబ్ధిదారులకు రెండు రోజుల్లో పింఛన్లను పంపిణీ చేస్తామన్నారు.

కనుల పండువగా పల్లకీ ఉత్సవం


అలంకరణలో షిరిడీ సాయి

వజ్రకరూరు: స్థానిక షిరిడీసాయి ఆలయంలో గురువారం సాయంత్రం పల్లకీ ఉత్సవం కనుల పండువగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలతోపాటు అభిషేకాలు, తీర్థప్రసాద వినియోగం, అ ర్చనలు, మహామంగళహారతి, హారతులు తదితర కార్యక్రమాలు చేపట్టారు. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. సాయంత్రం పల్లకీ ఉత్సవం చేపట్టారు. రాత్రి శేజ్‌హారతి నిర్వహించారు. స్థానికులతోపాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు స్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో అర్చకుడు అనంతస్వామి, భక్తులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం పట్టివేత


పట్టుకున్న మద్యం చూపుతున్న సెబ్ పోలీసులు

కళ్యాణదుర్గం రూరల్: పట్టణ పరిధిలోని కంబదూరు రోడ్డు వద్ద మోడల్ స్కూల్ సమీపంలో గురువారం ఉదయం సెబ్ పోలీసులు 13 కేసుల (టెట్రా ప్యాకెట్లు) కర్ణాటక మద్యాన్ని పట్టుకున్నారు. వివరాలు.. కళ్యాణదుర్గానికి చెందిన నాగరాజు, ముదిగల్లుకు చెందిన తిప్పేస్వామి ద్విచక్రవాహనంలో కర్ణాటక మద్యాన్ని కళ్యాణదుర్గం తరలిస్తుండగా సెబ్ పోలీసులు దాడులు చేసి పట్టుకున్నారు. మద్యం స్వాధీనం చేసుకుని, ద్విచక్ర వాహనం సీజ్ చేశారు. నిందుతులను కోర్టు ఆదేశాల మేరకు రిమాండ్‌కు పంపారు. సీఐ సోమశేఖర్, స్పెషల్ పార్టీ ఇన్‌స్పెక్టర్ నాగేంద్రప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశులు, కానిస్టేబులు నరసరాజు, పాల్గొన్నారు.

రోడ్డు పనుల ప్రారంభం

ఉరవకొండ(విడపనకల్లు): విడపనకల్లు మండలం పొలికి గ్రామ పంచాయతీలో ఎంపీపీ గ్రాంట్ కింద గ్రావెల్ రోడ్డు పనులను సర్పంచ్ నాగమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు చిన్న వెంకటేష్, వరదారెడ్డి, పెద్ద వెంకటేష్ ఆధ్వర్యంలో గురువారం ప్రారంభమయ్యాయి. ఎంపీపీ కరణం పుష్పవతి, నాయకుడు కరణం భీమిరెడ్డి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో గ్రామస్తులు గ్రావెల్ రోడ్డు మంజురు చేయాలని కోరారన్నారు. వారి వినతి మేరకు ఎంపీపీ నిధుల ద్వారా గ్రావెల్ రోడ్డు పనులు ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దేవేంద్ర, మల్లయ్య, అంగడి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సవరించిన ఓటరు జాబితా ఇవ్వండి


మాట్లాడుతున్న ఈఆర్‌ఓ వరప్రసాద్‌రావు

రాయదుర్గం రూరల్: సవరించిన ఓటరు జాబితా ఇవ్వాలని ఈఆర్‌ఓ (సీఈఓ ఆన్‌సెట్) వరప్రసాద్ రావును అఖిల పక్ష నాయకులు కోరారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం ఆయన ఐదు మండలాల తహసీల్దార్లు , రాజకీయ పార్టీల నాయకులతో ఓటర్ల జాబితా సవరణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులతో ఓటరు జాబితాపై చర్చించారు. సవరించిన ఓటరు జాబితా స్థానంలో పాత ఓటరు జాబితా ఇచ్చారని, పూర్తిగా సవరించిన ఓటరు జాబితా ఇవ్వాలని వారు కోరారు. ఓటరు జాబితా సవరణ సమయంలో నెట్‌వర్క్ సమస్య తలెత్తడంతో కొంతవరకు సవరించిన జాబితా ప్రింట్ చేశామన్నారు. ప్రస్తుతం సైట్ పనిచేస్తోందని, త్వరలోనే తప్పులు లేని ఓటరు జాబితా ఇస్తామని ఈఆర్‌ఓ పార్టీ నాయకులకు హామీ ఇచ్చారు. ఆ జాబితాను పరిశీలించి అభ్యంతరాలు ఉంటే ఫిర్యాదు చేయవచ్చని ఆయన సూచించారు. కార్యక్రమంలో రాయదుర్గం, గుమ్మఘట్ట, డి.హీరేహాళ్ , బొమ్మనహాళ్ తహసీల్దార్లు డి.ఓబుళేసు, బ్రహ్మయ్య, బాల ఈశ్వరయ్య, శ్రీనివాసులు, ఈడీటీ సుజాత, డీటీలు రఘు, బసవకుమార్ , ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ రామాంజనేయులు, సీపీఎం, సీపీఐ, బీఎస్పీ, ఎంఐఎం, ఆమ్ ఆద్మీ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

లాభసాటిగా పాడి పెంపకం


పశువులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న జిల్లా అధికారి డాక్టర్ సుధాకర్

కూడేరు: పాడి పెంపెకం లాభసాటిగా ఉంటుందని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వాహణాధికారి(డీఎల్‌డీఏ ఈఓ) డాక్టర్ సుధాకర్ సూచించారు. పశు గాణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని కడదరకుంటలో పశు గర్భకోశ చికిత్స శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి పశువులను పరీక్షించి వైద్య సేవలు అందించారు. అవసరమైన వాటికి మందులు అందజేశారు. అనంతరం పశువులకు వచ్చే రోగాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పాడి పెంపకాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి శ్రీనివాసులు, గోపాల మిత్రలు రాఘవ, సుబ్బరాయుడు , ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

నట్టల నివారణ మందుల పంపిణీ

కూడేరు మండలంలోని ముద్దలాపురంలో గురువారం జిల్లా నీటి యాజమాన్య సంస్థ(డ్వామా) సౌజన్యంతో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పశువైద్యాధికారి శ్రీనివాసులు గొర్రెలు, మేకలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వాటర్ షెడ్ టెక్నికల్ ఆఫీసర్ విశ్వనాథ్ రెడ్డి ఉచితంగా నట్టల నివారణ, ఇతర వ్యాధుల నివారణ మందులను అందజేశారు. కార్యక్రమంలో గొర్రెలు కాపరులు , గోపాల మిత్రలు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యుల చెంతకు వృద్ధురాలు

కళ్యాణదుర్గం రూరల్: వారం రోజులుగా కళ్యాణదుర్గం ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న మూగ, మతి స్థిమితం లేని వృద్ధురాలిని గురువారం కుటుంబ సభ్యులకు అప్పగించారు. వివరాలు... గౌరీబిదనూరు తాలుకా ద్వారగీనహళ్లికి చెందిన పార్వతమ్మ(80) మతిస్థిమితం సరిగాలేక కుందుర్పి మండలం మాయదారిపల్లికి వచ్చింది. అనారోగ్యంతో బాధపడుతున్న ఆమెను గ్రామస్తులు కళ్యాణదుర్గం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ విషయం సామాజిక మధ్యమాల్లో వైరల్ కావడంతో కుటుంబ సభ్యులు వెంటనే కళ్యాణదుర్గం ప్రభుత్వాస్పత్రికి చేరుకున్నారు. పార్వతమ్మకు చికిత్స చేసిన డాక్టర్లు, సహకరించిన పోలీసులకు కృతజ్ఞలు తెలిపారు. అనంతరం వృద్ధురాలిని తమ వెంట తీసుకెళ్లారు.

అభివృద్ధి పనులపై సమీక్ష

బ్రహ్మసముద్రం: మండల వ్యాప్తంగా గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఎంపీడీఓ దాసానాయక్ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో ఉపాధి పథకం, గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాల కింద చేపట్టిన పనులపై చర్చించారు. కార్యక్రమంలో ఈఓ ఆర్డీ వెంకట్ నాయుడు , ఏఓ నందకిశోర్, పంచాయతీ కార్యదర్శులు కవిత, రవి , వెంకటరాముడు, మురళి, ప్రేమలత, మల్లి తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి


కళ్యాణదుర్గం: మాట్లాడుతున్న సీడీపీఓ లక్ష్మీ ప్రసన్న


వజ్రకరూరు: పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం/వజ్రకరూరు: బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐసీడీఎస్ సీడీపీఓ లక్ష్మీ ప్రసన్న సూచించారు. కళ్యాణదుర్గంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో గురువారం బ్రహ్మసముద్రం మండలంలోని గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. సీడీపీఓ మాట్లాడుతూ జీఎంఎస్‌కేలు ప్రతి రోజూ అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు. బాల్యవివాహాల చట్టంపై యువతకు అవగాహన కల్పించాలన్నారు. నవంబర్ 14 నుంచి బాలల హక్కులపై వారోత్సవాలు ప్రారంభిస్తామన్నారు. అలాగే వజ్రకరూరు మండల కేంద్రంలోని ఆర్డీటీ పాఠశాలలో జోగిని, బసివిని, మాతంగి, సాంఘిక దురాచారాలు రూపు మాపడం, బాల్యవివాహాలు నిర్మూలించడంపై అవగాహన సదసు ఏర్పాటు చేశారు. జిల్లా బాలల పరిరక్షణ ఇన్‌చార్జ్ అధికారి వెంకటేశ్వరి, సర్పంచు మోనాలిసా మాట్లాడుతూ బాల్య వివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఫంక్షన్ హాల్స్, దేవాలయాలు తదితర ప్రాంతాల్లో బాల్య వివాహాల నిషేధంపై హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ,ప్రతి గ్రామ సచివాలయ పరిధిలో బాల్యవివాహాలు, మత్తుపదార్థాల నిషేధంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అమ్మాయిలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం చేయాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వివాహం చేస్తే బాధ్యులకు జైలు శిక్ష తప్పదన్నారు. అనంతరం బాల్య వివాహాలను నివారించడంపై ముద్రించిన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీఓ విజయలలిత, ఎంఈఓ ఎర్రిస్వామి, సూపర్ వై జర్ పద్మావతి, ప్రొటెక్షన్ ఆఫీసర్ చంద్రకళ, సోషల్ వర్కర్ వెంకట్‌కుమార్, అంగన్‌వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.